TS RTC STAFF & WORKERS FEDERATION
TSRTC
SWF-CITU

తెలంగాణ ఆర్టిసి కార్మికుడు

మాసపత్రిక

కార్మికుల గుండెచప్పుడు...

సంపుటి : 10 సంచిక : 4 | ఏప్రిల్, 2024 | మాసపత్రిక | వెల: రూ. 15/- | హైదరాబాద్
Volume : 10 Issue : 4 | APRIL, 2024 | Monthly | Price : Rs.15/- | Hyderabad



2017 - పే స్కేల్ ప్రత్యేక సంచిక










ప్రజల సౌకర్యాలు - కార్మికుల సంక్షేమం"
రాష్ట్ర సదస్సు



ఈ పత్రిక మీ కోసమే కాదు
మీ కుటుంబ సభ్యుల
కోసం కూడా !

తెలంగాణ ఆర్టిసి కార్మికుడు
కార్మికుల గుండె చప్పుడు
మాసపత్రిక



సంపాదకీయం

పార్లమెంటు ఎన్నికలు - కార్మికుల కర్తవ్యం

భారత పార్లమెంటు ఎన్నికలు మే నెల నుండి ప్రారంభమయి జూన్ 4న ఫలితాలు వెలవడటంతో ముగుస్తాయి. గతంలో జరిగిన ఎన్నికల కన్నా ఈసారి జరుగుతున్న ఎన్నికలు భారతదేశ భవిష్యత్తును నిర్ణయించుతాయనటంలో సందేహమేమీ లేదు. అప్రకటిత నియంతృత్వానికి ప్రకటిత ప్రజాస్వామ్యానికి జరుగుతున్న సంఘర్షణలో ఈ ఎన్నికలు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నాయి!

ఏడు దశాబ్దాలకు పైబడ్డ స్వాతంత్ర్యంలో, అంతకు ముందు సాగిన వలస పాలనలో భారత కార్మిక వర్గం అనేక పోరాటాలు, అసమాన త్యాగాలు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, కనీసవేతనం, గ్యాట్యుటీ, పెన్షన్, వేతనవృద్ధి, కరువుభత్యం, అదనపు పనికి అదనపు వేతనం, వివిధరకాలు సెలవులు, ఆర్జిత సెలవుల నగదీకరణ మొదలగు అనేక సౌకర్యాలు చట్టాల ద్వారా సాధించింది. సౌకర్యాలు, హక్కులు ఎవరో పెట్టిన భిక్ష కాదు.

అయితే గత పదేళ్ళుగా కార్మికవర్గం సాదించుకున్న హక్కులు ఒక్కోటీ కోల్పోతున్న దుస్థితి ఏర్పడుతున్నది. కార్మిక వర్గానికి దన్నుగా నిలబడాల్సిన కార్మికశాఖ చేష్టలుడిగి ప్రేక్షక పాత్ర పోషించుతున్నది. దీనంతటికీ ప్రధానకారణం కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే. గత పదేళ్ళలో ఒక్కటైనా కార్మిక సంఘాలతో సమావేశం జరపలేదు! కార్మికుల సాదకబాదకాలు ఎమిటో వినే ప్రయత్నం చేయనైనా చేయలేదు! పైగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబరు కోడ్స్‌గా కట్టకట్టి మూలన పడేసింది!

నాగరికతకు, అభివృద్ధికి పట్టుగొమ్మగా నిలిచిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలను మూసి వేయాలని, లేదా ప్రైవేటీకరించాలని విధానం రూపొందించిన మోదీ ప్రభుత్వం ఆమేరకు రాష్ట్రాల మీద తీవ్రమైన ఒత్తిడి తెచ్చింది. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరాది రాష్ట్రాలలో ఆర్టీసీలు పేరుకు మాత్రమే కొట్టుమిట్టాడుతుంటే, ప్రతిపక్ష రాష్ట్రాలు అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులలో బలమైన ఆర్టీసీలుగా కొనసాగుతున్నాయి.

మోటారు వాహనాల చట్టానికి పలుమార్లు సవరణలు చేసి, ఆర్టీసీలను దెబ్బతీసి, ప్రైవేటు ఆపరేట్లర్లకు అన్నిరకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నది మోదీ ప్రభుత్వం! అంతేకాకుండా విద్యుత్ బస్సుల విధానాన్ని తీసుకొచ్చి 50% నుండి 100% సబ్సిడీని ప్రైవేటు ఆపరేటర్లకు ఇస్తూ, ఆ ప్రైవేటు విద్యుత్ బస్సులు తిరిగి ఆర్టీసీలే అద్దెకు తీసుకునేలా చేసి, ప్రైవేటు ఆపరేటర్లకు రెండు వైపులా లాభాలు వచ్చేలా చేసి, ఆర్టీసీలను చావు దెబ్బ కొడుకున్నదీ మోదీజీనే.

ఆర్టీసీ కార్మికులు తమ హక్కులపై దాడి చేసిన ఏ ప్రభుత్వాన్ని వదలిపెట్టలేదు. అనాడు 2001లో చంద్రబాబుకు, నిన్న 2023లో చంద్రశేఖరరావుకి జీవితకాలం శిక్షలు విధించారు. గత పదేళ్ళుగా రవాణా రంగ కార్మికులను దొంగదెబ్బ తీస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన పాఠం నేర్పే సమయం ఇదే.

అందుకే ఆర్టీసీలను రక్షించుకోవటానికి, కార్మికుల హక్కులను పరిరక్షించుకునేందుకు కేంద్రంలోని బీజేపీని ఓడించి, ప్రత్యామ్నయంగా వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక పార్టీలను గెలిపించాలి.

- మీ ఎడిటర్

ఎడిటోరియల్ బోర్డ్
: ఎడిటర్ :
వీరాంజనేయులు
బోర్డు మెంబర్స్
వి.ఎస్.రావు, జి.లింగమూర్తి
పి.రవీందర్‌రెడ్డి
ఎ.వి.రావు, కె.గంగాధర్
కె.ఎస్.రెడ్డి, రాపెల్లి రాజయ్య
ఎస్.బి.బి. చారి
మేనేజీరియల్ బోర్డ్
మేనేజర్ : కె.భిక్షపతిగౌడ్
సభ్యులు
సిహెచ్.రాంచందర్
ఎ.వెంకటేశ్వర్లు
ఎం. ప్రభాకర్, సుధాకర్
పూస చంద్రప్రకాష్
ఫొటోలు
మధుసూదన్

తెలంగాణ ఆర్టీసి కార్మికుడు
నండూరి ప్రసాదరావు భవన్,
1-7-130/5,
రిసాల్ ఖుర్షిద్ జాహి,
జమిస్తాన్‌పూర్,
హైదరాబాద్-20,
ఫోన్ : 040-27611974
rtckarmikudu2022@gmail.com

బిజెపి, ఎన్‌డిఎను ఓడించండి.. వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక పార్టీలను గెలిపించండి



ఆర్.లక్ష్మయ్య.
అఖిల భారత ప్రధాన కార్యదర్శి.
AIRTWF

దేశంలో 53 రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు ఉన్నాయి. రోడ్డు రవాణా సంస్థల చట్టం 1950 ప్రకారం 24 STUలు ఏర్పడ్డాయి. 7 STUలు మున్సిపల్ అండర్‌టేకింగ్, 9 ప్రభుత్వ విభాగాలు మరియు 13 కంపెనీల చట్టం కింద నమోదు చేయబడ్డాయి.

స్వాతంత్ర్యం తర్వాత, ప్రయాణీకుల రవాణా అవసరాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రజలకు సరైన రవాణాను అందించడానికి చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆ పూర్వ రంగంలో అప్పటి భారత ప్రభుత్వం ప్రయాణీకుల రవాణాను ప్రభుత్వ అజమాయిషి నియంత్రణ కిందకు తీసుకురావాలని నిర్ణయించింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి ప్రజలకు మెరుగైన,సమర్థవంతమైన, చవకైన ప్రజా రవాణాను అందించే లక్ష్యంతో ఆర్టీసీ చట్టం -1950 తీసుకువచ్చింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలను ఏర్పాటు చేశాయి. M.V. చట్టంలో ఆర్టీసీలకు ప్రత్యేక రక్షణ కల్పించబడింది. వివిధ కోర్టులలో ప్రైవేట్ ఆపరేటర్లు దీనిని సవాలు చేసినప్పుడు, ఆర్టీసీలను రక్షించడానికి 1975 సంవత్సరంలో భారత రాజ్యాంగాన్ని సవరించారు. ఇది చరిత్ర.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆర్టీసీలకు మూలధన సహకారం అందించాలని ఆర్టీసీ చట్టంలో నిర్దేశించారు. తర్వాత 2:1 నిష్పత్తి ఖరారు చేయబడింది (రాష్ట్ర ప్రభుత్వాలు 2 మరియు కేంద్ర ప్రభుత్వం 1). ఇది 1988 వరకు అమలు చేయబడింది. ఆ తర్వాత సరళీకృత ఆర్థిక విధానాలు (ప్రభుత్వాలు దాని బాధ్యత నుండి ఉపసంహరించుకోవడం మరియు మార్కెట్ శక్తులకు వదిలివేయడం) ప్రవేశపెట్టడంతో ఆర్టీసీలకు మూలధన సహకారం నిలిపివేయబడింది. అప్పటి నుంచి ఆర్టీసీల విస్తరణకు బ్రేక్ పడింది నిర్వహణ కష్టాలు మొదలైనాయి. 1961 సంవత్సరంలో దేశంలోని మొత్తం బస్సులలో ఆర్టీసీ బస్సుల వాటా 31.7శాతంగా ఉండగా, అది 2019 నాటికి 7.4%కి తగ్గింది. పెరుగుతున్న ప్రజా అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీలు బస్సులను పెంచుకోలేకపోయాయి.కనీసం పాత బస్సుల స్థానే కొత్త బస్సులను కూడా భర్తీ చేయలేదు.

మధ్యప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసిని 2004లో అప్పటి BJP ప్రభుత్వం మూసివేసింది. జార్ఖండ్ మరియు ఛత్తీస్‌గఢ్‌లలో ఆర్టీసీలు లేవు. బీహార్, ఒడిశా, J&K మొదలైన రాష్ట్రాల్లో ఆర్టీసీలు మరణశయ్యపై ఉన్నాయి. చాలా ఆర్టీసీలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. కొన్ని ఆర్టీసీలు తమ ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించలేకపోతున్నాయి. పర్సనల్ కాస్ట్ తగ్గించుకోవాలనే ప్రభుత్వ ఆదేశాలను పాటించిన అన్ని ఆర్టీసీలు, సంక్షోభ భారాలను కార్మికుల నెత్తిన రుద్ది, వారిని బలి పశువులు చేశాయి.

మోడీ నేతృత్వంలోని NDA ప్రభుత్వం ఈ పరిస్థితిని మరింత దిగజార్చింది. దేశంలో ఉన్న అన్ని ఆర్టీసీలను మూసివేయాలని నిర్ణయించింది. ఎమ్.వి. సవరణ చట్టం - 2019 ఆ దిశగా ఉద్దేశించబడినదే. ప్రైవేట్ ఆపరేటర్లకు మార్గం సుగమం చేసేందుకు వెహికిల్ పర్మిట్, రూట్ పర్మిట్ నిబంధనలను సవరించారు.

కాంట్రాక్ట్ క్యారేజ్ పర్మిట్ బస్సులను స్టేజ్ క్యారేజ్ పర్మిట్ బస్సులుగా నడుపుతూ ఆర్టీసీల చట్టబద్ధమైన ఆదాయాన్ని కొల్లగొడుతున్న ప్రైవేట్ ఆపరేటర్ల అక్రమ కార్యకలాపాలను చట్టబద్ధం చేయడానికి స్టేజ్ క్యారియర్,కాంట్రాక్ట్ క్యారియర్ పర్మిట్లను కలిపేసి ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ పేరుతో ఒకే పర్మిట్ గా రూపొందించి అక్రమ రవాణాను చట్టబద్ధం చేశారు. నేషనల్ పర్మిట్ స్కీమ్ తో ప్రైవేట్ ఆపరేటర్లకు గేట్లు తెరిచారు.

దీనికి ఆజ్యం పోస్తూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గుతున్న సమయంలో మోడీ ప్రభుత్వం అనైతికంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 109 డాలర్లుగా ఉన్నప్పుడు, మే 2014లో డీజిల్ ధర రూ.58గా ఉంది. మే 2020లో ముడి చమురు ధరలు 20 USDల కనిష్ట స్థాయికి పడిపోయింది. ఇప్పుడు ముడి చమురు ధర 80 డాలర్లు,నేడు డీజిల్ ధర రూ.90/-. ఈ పదేళ్లలో డీజిల్, పెట్రోల్ ధరలు అసాధారణంగా పెరిగాయి.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ 2019-20 వరకు STUల పనితీరు నివేదికను విడుదల చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకు డేటాను ప్రచురించలేదు. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, సమాచారం అందించిన 35 ఆర్టీసీలు 2718584300 లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2019-20 సంవత్సరంలో ముడి చమురు ధర 60.47 డాలర్లు. దీని ప్రకారం డీజిల్ ధర రూ.29.83 లీటరుకు ఉండాలి . కానీ వసూలు చేసిన వాస్తవ మార్కెట్ ధర రూ.73.28. ఈ విధంగా, మోడీ ప్రభుత్వం ఆ ఒక్క సంవత్సరానికే ఆర్టీసీల ఆదాయాన్ని రూ. 11812.24 కోట్లు అదనంగా పిండుకున్నది. ఆ సంవత్సర కాలంలో అన్ని ఆర్టీసీల రాబడి మరియు వ్యయాల మధ్య మొత్తం లోటు రూ. 19726.26 కోట్లు. ఈ భారీ మొత్తం 11812.24 కోట్లు కొల్లగొట్టి ఉండకపోతే ఆ లోటు 7914.02 కోట్లు మాత్రమే ఉండేది. మోడీ ప్రభుత్వం ఎస్టీయూలను ఏ విధంగా ముంచేస్తుందో ఇది స్పష్టంగా రుజువు చేస్తోంది.

దేశాభివృద్ధిలో ఆర్టీసీలు ప్రశంసనీయమైన పాత్ర పోషించాయి. గ్రామాలు, కొండ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించబడింది. పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు వచ్చాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు ఉపాధి పొందుతున్నారు. వివిధ వర్గాల ప్రయాణీకులకు రాయితీలు అందించబడుతున్నాయి. STUలలో ప్రమాద నిష్పత్తి అత్యల్పంగా ఉంది. ఇంధన పనితీరు కూడా చాలా మెరుగుగా ఉంది. ఆర్టీసీల వల్ల వ్యవసాయం, పారిశ్రామిక, విద్యా రంగాలు చాలా లాభపడ్డాయని కొన్ని సర్వేల్లో తేలింది.

బిజెపి తన ఎన్నికల మ్యానిఫెస్టో-2014లో, "బిజెపి ప్రజా రవాణా వ్యవస్థను సృష్టిస్తుందని, ఇది రవాణా కోసం వ్యక్తిగత వాహనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, తద్వారా ఖర్చు, ప్రయాణ సమయం మరియు పర్యావరణ ఖర్చులను తగ్గిస్తుంది" అని పేర్కొంది. అయితే వాస్తవం ఏమిటి? మొత్తం మోటారు వాహనాల్లో బస్సుల (ఆర్టీసీ, ప్రైవేట్, ఓమ్నీ బస్సులు కలిపి) వాటా 2014లో 1% నుంచి 2020 నాటికి 0.07కి తగ్గింది. 2014లో 73.10గా ఉన్న ద్విచక్ర వాహనాలు 2020లో 74.70కి పెరిగాయి.. దీన్నిబట్టి చూస్తే బిజెపి భారతదేశ ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో స్పష్టమవుతోంది.

STUలను బలోపేతం చేయడం మరియు విస్తరించడం దేశ ప్రయోజనాల రీత్యా అవసరం. ఆర్టీసీలను రక్షించడం మరియు కార్మికుల సంక్షేమాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఇది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎను ఓడించి, ప్రజా అనుకూల విధానాలతో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం అత్యవసరము. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక పార్టీలకు ఓటు వేసి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎను ఓడించాలని ఎస్‌టియు కార్మికులందరికీ AIRTWF విజ్ఞప్తి చేస్తోంది.

లోపలి పేజీల్లో..

సూచిక

సంపుటి : 10 సంచిక : 4
వెల : రూ.15/- ఏప్రిల్ - 2024

ఆర్టీసీ కార్మికులలో సంక్షేమం ఉందా? 7
2017 పేస్కేల్‌పై వినతి పత్రాలు 8-10
పే ఫిక్సేషన్ చేసే విధానం 11
ఆర్‌పిఎస్-2017 12-36
బాండ్లు.. కడగండ్లు 37

మహనీయులైన వారసత్వం కాపాడుకుందాం!

ఏప్రిల్ మాసం ఎంతో ప్రత్యేకమైనది. భారతదేశ రాజకీయ, సామాజిక వ్యవస్థలపై గణనీయమైన ప్రభావం చూపిన మహనీయులు ముగ్గురు ఏప్రిల్ మాసంలోనే జన్మించారు. బాబూ జగ్జీవన్ రాం, జ్యోతీబాయి ఫులే, బాబా సాహెబ్ అంబేద్కర్‌లు భారత జాతికి తమ పోరాటాల ద్వారా, తమ జీవనవిధానం ద్వారా మార్గదర్శకులయ్యారు.

బాబూ జగ్జీవన్ రాం: 5 ఏప్రిల్, 1986న బీహార్‌లో జన్మించారు. స్వాతంత్రో ద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. స్వాతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కార్మికశాఖా మంత్రిగా పనిచేశారు. అనంతరం రక్షణశాఖ, వ్యవసాయ శాఖలకు మంత్రిగా మంత్రిగా వ్యవహరించారు. 30 ఏళ్ళు సుధీర్ఘంగా మంత్రి బాధ్యతలలో కొనసాగారు. భారతదేశ ఉపప్రధానిగా కూడా పని చేశారు.


జ్యోతిరావు ఫూలే : 11 ఏప్రిల్ 1827లో మహారాష్ట్రలో జన్మించారు. రెండు వందల సంవత్సరాల కిందటే ఎంతో ఆధునిక భావాలు కల్గిన క్రాంతి దర్శి, మహిళలు చదువుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించటమే కాదు, వారి ఆభ్యుదయానికి తగిన కృషి చేసిన ఆచరణవాది. మహిళలకు, మహిళల ద్వారా చదవు నేర్పగలమని ఆలోచించి, తన భార్యయైన సావిత్రిబాయికి తానే చదువు నేర్పి, ఆమెను టీచరుగా తీర్చిదిద్ది ఆమె ద్వారా ఎంతో మంది మహిళలకు చదవు నేర్చిన మహనీయుడు. సత్యాన్ని అన్వేషించేందుకు సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేశాడు. దీని ద్వారా పలు సంస్కరణలు చేపట్టారు. సంప్రదాయవాదుల దాడులను ఎదుర్కొంటూ, మహిళా, వితంతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాడు. విగ్రహారాధన, వేదాల గుట్టుమట్లను ఫూలే ప్రభావశీలంగా బయట పెట్టాడు. అణిచివేతకు, పీడనకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాటం కొనసాగించాడు. గులాంగిరీ, శివాజీ జీవిత చరిత్ర. ఇషారా మొదలగునవి ఫులే రచనలలో ప్రముఖమైనవి.

డా. బి.ఆర్. అంబేద్కర్: 14 ఏప్రిల్ 1956న మధ్యప్రదేశ్‌లో జన్మించారు. తన తల్లిదండ్రులకు 13వ సంతానంగా జన్మించిన అంబేద్కర్. తన చిన్ననాడే అంటరానితనం వల్ల అనేక బాధలు అనుభవించాడు. బరోడా మహారాజు శియాజీరావ్, గైక్వాడ్ ఆర్థిక సహాయంతో ఇంగ్లండ్ వెళ్ళి ఎం.ఏ. పీహెచ్‌డీ పూర్తి చేశాడు. అనేక డిగ్రీలు, పట్టాలు సంపాదించాడు.

అంబేద్కర్ జీవితం అంటే పోరాటాలమయం. అస్పృశ్యతపై ఆయన జీవితంలో సుదీర్ఘ కాలం పోరాటం చేశారు. మహర్ చెరువులో దళితులు నీళ్ళు తాగే హక్కుకై చారిత్రాత్మక పోరాటం చేశారు. ఒక పక్క సామాజిక పోరాటాలు చేస్తూనే, అనేక రచనలు కూడా చేశారు. అంబేద్కర్ యొక్క అపారమైన పరిజ్ఞానం ఆయనను రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా బాధ్యత కల్పించింది. 14 నెలల పాటు శ్రమించి, ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగానికి అంబేద్కర్ రూపకల్పన చేశారు. 283 మంది కమిటి సభ్యులు, 13 కమిటీలు ఉన్నప్పటికీ, రాజ్యాంగ రూపకల్పన అంబేద్కర్‌దే సింహభాగం. అందుకే నెహ్రూ "రాజ్యాంగాన్ని రచించటములో అంబేద్కర్ పూర్తి బాధ్యత, భారాన్ని మోశారు!" అని కీర్తించారు. అంబేద్కర్ తన జీవిత కాలంలో కార్మిక ఉద్యమాలకు కూడా నాయకత్వం వహించారు. కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా పనిచేశారు. స్వాతంత్రానంతరం భారత దేశపు తొలి న్యాయశాఖా మంత్రిగా పని చేశారు. హిందూ మతంలోని కులవ్యవస్థ, అంటరానితనం, వివక్షతల పట్ల విసిగి పోయిన అంబేద్కర్, వేలాది మందితో హిందూ మతాన్ని వదిలివేసి, బౌద్ధ మతంలో చేరారు.

భారత దేశంలో కులాలు – పుట్టుక, హిందూ మతం – తాత్వికత, శూద్రులంటే ఎవరు? బుద్ధుడు, అతని ధర్మం మొదలైనవి అంబేద్కర్ యొక్క ప్రముఖ రచనలు. ఇవి ఇది మొత్తం 21 సంపుటాలుగా ప్రభుత్వం ప్రచురించింది.

సార్వభౌమిక, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామిక, గణతంత్ర దేశంగా భారత దేశం నిలదొక్కుకునేందుకు రాజ్యాంగం మనకు మార్గదర్శకత్వం వహిస్తున్నది. ప్రజలకు సమానత్వమును హామీ ఇస్తూ అనేక హక్కులు కల్పించుతున్న భారతరాజ్యాంగమే దేశ ప్రజలకు రక్షణ కవచం. రాజ్యాంగాన్ని మార్చుతామంటూ కొన్ని శక్తులు మన రక్షణ కవచాన్ని బద్దలు కొట్ట చూస్తున్నాయి. రాజ్యాంగ రక్షణే మనందరి ప్రథమ కర్తవ్యం.



హార్దిక శుభాకాంక్షలు

మా దగ్గర లభించు సేవలు

Visiting Cards	Files
ID Cards	Envelops
Bill / Receipt books	Brochures
Letter heads	Pamplets
	Stickers

SV DESIGNERS & PRINTERS

25-429/D, Sri Ram Nagar Jagadgirigutta, Hyderabad - 37

Ganesh K +91 9397664474 | Navya K +91 9908433904

svsve8@gmail.com

ఆర్.పి.ఎస్ - 2017 ప్రకటించడం సానుకూల నిర్ణయమే

యూనియన్లతో ఒప్పందం చేయకపోవడం సరైంది కాదు



- వి.ఎస్. రావు
SWF ప్రధాన కార్యదర్శి

గత ప్రభుత్వ నిరంకుశ వైఖరి నుండి విడగొట్టుకొని ఆర్టీసి కార్మికులకు 01.04.2017 నుండి అమలు అయ్యేలా పే 'స్కేలును ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి టిఎస్ ఆర్టీసి. స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలుపుతున్నది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ముఖ్యమైన మూడు డిమాండ్లలో కేవలం 2017 వేతన ఒప్పందంపై ఏకపక్షంగా ప్రకటించి, మిగిలిన అంశాలపై మౌనం పాటించడం సరైంది కాదు. వాటిపైన కూడా స్పందించాలి.

ప్రజాతంత్ర హక్కులను ప్రజలకు ఇస్తామని చెబుతున్న ఈ ప్రభుత్వ హయాంలో కార్మికులు, కార్మిక సంఘాల ప్రమేయం లేకుండా ఏకపక్షంగా 2017 వేతన పెంపుదలను ప్రకటించడం అన్యాయం. అదే రకంగా వేతన ఒప్పందాలతో పాటే సర్వీసు కండీషన్స్, అలవెన్స్‌లు, ఫ్రింజ్ బెనిఫిట్స్, సామాజిక భద్రత పథకాలైన ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి ట్రస్ట్‌ల నిర్వహణకు నిధులుపై కూడా ఎటువంటి స్పష్టత రాలేదు.

పెరిగిన నిత్యావసర ధరలు, పెరిగిన ఖర్చులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఆర్టీసి కార్మికులు పారిశ్రామిక కార్మికులుగా గుర్తించి, వారి వేతనాలు, అలవెన్స్‌లు, ఫ్రంజ్ బెనిఫిట్స్ ఇవ్వాలి. భారతదేశంలో కనీస వేతనం నిర్ణయించడానికి 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ మరియు 44వ లేబర్ కాన్ఫరెన్స్ (2012), 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (2015) లతో పాటు రాప్టకోస్ & బ్రెట్టాస్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులు ప్రామాణికంగా వున్నాయి. ఆ ప్రకారం చూస్తే ఆర్టీసి కార్మికుల కనీస వేతనం రూ. 31,714/-లుగా నిర్ణయించాల్సి వుంటుంది. కనీసం ఆనాడు (2017) జాతీయ కార్మిక సంఘాలు / ఉద్యోగుల డిమాండ్‌గా వున్న రూ.26,000/-లను కనీస వేతనంగా నిర్ణయించాల్సి వుండే, కానీ ఏకపక్షంగా ప్రకటించిన స్కేల్స్‌లో కనీస వేతనం కేవలం రూ. 16,550/-లుగా మాత్రమే నిర్ణయించి, ఆర్‌టిసి కార్మికులకు తీరని అన్యాయం చేశారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇచ్చినట్లు రూ. 19,000/-లనయినా నిర్ణయించి వుండాల్సింది, కానీ ప్రభుత్వం ఆ పని చేయకుండా కేవలం 20138 నాటి బేసిక్ పే పై 31.1% డి.ఎను, 21% ఫిట్‌మెంట్‌ను కలిపి వచ్చిన దానినే కనీస వేతనంగా నిర్ణయించి అమలు చేస్తున్నారు.

ప్రభుత్వోద్యోగుల మొదటి పి.ఆర్.సి. ద్వారా వస్తున్న జీతాలకు ఆర్టీసి వారు పొందుతున్న జీతాలకు మధ్య 19% వేతన వ్యత్యాసం వుంది. 2018 పి.ఆర్.సి లో ప్రభుత్వోద్యోగులకు 30% ఫిట్‌మెంట్‌ను ఇచ్చారు. కానీ ఆర్టీసి కార్మికులకు 2017 వేతన పెంపుదల క్రింద కేవలం 21% మాత్రమే ఫిట్‌మెంట్ ప్రకటించడంతో, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, ఆర్టీసి కార్మికుల వేతనాల మధ్య వ్యత్యాసం 28%నికి పెరగడంతో ఆర్టీసి కార్మికులు తీవ అసంతృప్తిలో వున్నారు. పులి మీద పుట్రలా ఇప్పటి వరకు పొందుతున్న 30%, 20%, 145% మరియు 12% ఇంటి అద్దెలు కాస్తా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా అన్న క్లాజుతో బ2శ్తరగ 1795, 13% మరియు 11%నికి తగ్గిపోతున్నాయి. అందుకని ప్రభుత్వం పునరాలోచన చేసి ఫిట్‌మెంట్‌ను కనీసం 30%నికి పెంచి, కార్మికులకు జరిగే నష్టాన్ని నివారించాలని కార్మికులు కోరుకుంటున్నారు.

7వ కేంద్ర పే కమీషన్ (కేంద్ర ప్రభుత్వం) చేసిన నిర్ణయం ప్రకారం 2017లోనే ఇంటి అద్దె రేట్లను సవరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి పిఆర్‌సి సమయంలో (2018 నాటిది 2020లో) అమలు చేశారు. ఇంటి అద్దె రేట్లు తగ్గించి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు / కార్మికులకు అన్యాయం చేస్తే, కేంద్రం ప్రతిపాదించినది కూడాయధాతధంగా చేయకుండా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది. డి.ఎ పాయింట్లు 25% దాటితే హెచ్.ఆర్.ఎ రేట్లు 27% కు పెంచాలని, డి.ఎ పాయింట్లు 50% దాటితే తిరిగి 80% ఇంటి అద్దె చెల్లించాలని కేంద్రం ప్రతిపాదించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం డి.ఎ. రేట్లు 50% దాటితే ఇంటి అద్దె అలవెన్స్‌ను 27% కు పెంచాలని నిర్ణయించి 9 లక్షల మంది ఉద్యోగులకు నష్టం చేసింది. దాని ఫలితం ఈ రోజు ఆర్టీసి కార్మికులు కూడా నష్టపోతున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు 2021 వేతన ఒప్పందం చేయాల్సి వుంది, కాబట్టి ఇప్పుడు ఆర్టీసి కార్మికులు పొందుతున్న 16% మధ్యంతరభృతిని 2021 వేతనఒప్పందం జరిగే వరకు కొనసాగించాలని కోరినా స్పందించలేదు. 2013 వేతన ఒప్పందంలోని సగం అరియర్స్ 281 కోట్లు విడుదల చేశామని ఫిబ్రవరి 10న ముఖ్యమంత్రిగారే ప్రకటించినా ఈనాటి వరకు చెల్లించలేదు.

అనేక విజ్ఞప్తులు, వినతిపత్రాలు ఇచ్చిన అనంతరం ఏప్రిల్ 2న కేవలం డ్రైవర్లకు చెల్లిస్తామని, మిగత వారికి దశల వారీగా చెల్లిస్తామన్న ఒక మెసేజ్ చక్కర్లు గొట్టింది. ఇప్పటివరకు డ్రైవర్లకు మాత్రమే చెల్లించారు. మిగతా క్యాటగిరీలకు ఎప్పుడు చెల్లిస్తారో అటు ప్రభుత్వం కానీ, ఇటు ఆర్టీసి యాజమాన్యంకానీ స్పష్టత ఇవ్వడం లేదు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2013 సం. ఏప్రిల్ నుండి రావలసిన అరియర్స్‌ను 2015 సెప్టెంబర్‌లో బాండ్స్ ఇచ్చి, ఆనాటి నుండి 5 సం.లు అనడంతో 2020 సెప్టెంబర్ నాటికి పూర్తి అయింది. అవతల21 నెలలు, ఇవతల 42 నెలల మొత్తం 63 నెలలు వడ్డీ డబ్బులు కార్మికులు నష్టపోయారు. ఇప్పుడు కార్మికులకు వస్తున్న వడ్డీ రెట్టింపు అయి వుందేది. ఇంత నష్టపోతున్నా ఇప్పటికి ఎప్పుడు ఇస్తారో తెలియకపోవడం శోచనీయంగా వుంది.

2017 వేతన పెంపుదల ద్వారా చెల్లించాల్సిన అరియర్స్‌ను ఎటువంటి వడ్డీ లేకుండా ఉద్యోగ విరమణ రోజున చెల్లిస్తామని నిర్ణయించడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంకో 20 సం?ల తర్వాత ఉద్యోగ విరమణ చేసే వారికి కూడా ఈనాటి డబ్బులు మాత్రమే ఇస్తాననడం న్యాయం కాదు. అందుకని ఈ ప్రభుత్వ కాలంలోనే అరియర్స్ చెల్లించేలా చూడాలని, అరియర్స్ ఎంత చెల్లించాల్సి వుంటుందో కార్మికులకు పత్రం ఇవ్వాలి.

సామాజిక భద్రతా పథకాలను బలోపేతం చేయండి : అనేక పోరాటాలతో కార్మికులు సాధించుకున్న ఎస్. ఆర్. బి.ఎస్ కు 2013 ఒప్పందంలో భాగంగా చెల్లించాల్సిన సంవత్సరానికి 6 కోట్ల రూపాయలు 12 సంవత్సరాలుగా చెల్లించలేదు. అవి మొత్తం 66 కోట్లు వుంటుంది. అవి సకాలంలో చెల్లిస్తే వడ్డీతో 100 కోట్లు అయి వుండేది. దానివల్ల ఎస్. ఆర్. బి.ఎస్ పథకం బలోపేతం అయి వుండేది. ఎస్.ఆర్. బి.ఎస్, ఎస్‌బిటి, పి.ఎఫ్ ట్రస్ట్‌లకు టస్ట్ బోర్డులను నియమించనందున అనేక సమస్యలు వస్తున్నాయి. అందుకని ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి లను బలోపేతం చేసి, వాటి ద్వారా పొందుతున్న బెనిఫిట్స్‌ను పెంచాలి. అలాగే సిసిఎస్‌కు, పిఎఫ్ ట్రస్ట్‌లకు చెల్లించాల్సిన బకాయిలను సత్వరమే చెల్లించి కార్మికుల జీవితాలకు భద్రత కల్పించాలి.

కార్మికుల లీవులను కాపాడండి : 2013 నుండి లీవ్ ఎన్‌క్యాషమెంటులు చెల్లించనందున కార్మికుల వందలాది లీవులు మురిగిపోతున్నాయి. అందుకని ఎర్నడ్‌లీవుల పొదుపుపై సీలింగ్ ఎత్తివేయాలి. 2018 నుండి రావలసిన లీవు ఎన్‌క్యాష్‌మెంట్‌ను చెల్లించాలి.

అలాగే సంస్థ నుండి రిటైరైన వారికి చెల్లించాల్సిన డబ్బులు తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి.

ఆర్టీసీ కార్మికులలో సంక్షేమం ఉందా?

ఇటీవల ASRTU (అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్) 2022 – 23 సంవత్సరానికి గాను నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ అవార్డులు ప్రకటించింది. ఇందులో టిఎస్ఆర్‌టిసికి ఐదు అవార్డులు దక్కాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతిక వినియోగం, ఉత్పత్తి విభాగాల్లో ఈ అవార్డులు వచ్చాయి. తెలంగాణ ఆర్టీసీకి అవార్డులు రావడం కొత్తేమీ కాదు. ఉమ్మడి ఆర్టీసీలో, తెలంగాణ ఆర్టీసీగా విడిపోయిన తర్వాత ప్రతి ఏటా అవార్డులు రావడం పరిపాటి. ఇంధన సామర్థ్యం, ప్రమాద రహితం, ఉత్పాదకత లాంటి విభాగాలు అవార్డులు సాధించడం సర్వసాధారణం. అయితే ఈసారి మాత్రం సిబ్బంది సంక్షేమానికి అవార్డు రావడం అందర్నీ విస్మయానికి గురిచేసింది.

అసలు సిబ్బంది సంక్షేమానికి ఒక అవార్డు ఇస్తున్నారని, ఇంతవరకు ఎవరికీ తెలియదు. ఉమ్మడి ఆర్టీసీలో గాని, తెలంగాణ ఆర్టీసీలో గాని ఇప్పటివరకు ఈ అవార్డు ఎప్పుడూ రాకపోవడమే ఇందుకు కారణం. గత 30 ఏళ్లలో ఎన్నడూ కనీవిని ఎరగని స్థాయిలో కార్మికులను ఆర్థిక, శారీరక, మానసిక వేధింపులకు యాజమాన్యం గురి చేస్తున్నది. ఒక మాటలో చెప్పాలంటే తెలంగాణ ఆర్టీసీ కార్మికులు నరకం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారు.

ఈ అవార్డు వచ్చే నాటికి ఆర్టీసీలో గత పదేళ్లలో రెండు వేతన సవరణలు అమలు చేయలేదు. 173 నెలల డిఏ ఏరియర్స్ బకాయిలు ఉన్నాయి. సిసిఎస్ డబ్బులు 1127 కోట్ల రూపాయలు ఆర్టీసీ వాడుకోవడంతో కార్మికులు బయట అధిక వడ్డీలకు తెచ్చుకుంటున్నారు. పీఎఫ్ డబ్బు 1450 కోట్ల రూపాయలు జమ చేయకపోవడంతో హయ్యర్ పెన్షన్ డిమాండ్ నోటీసులే రాలేదు. SRBS, SBT వాటి పరిస్థితి ఏమవుతుందో తెలియదు. సిసిఎస్ మినహా ఇవన్నీ ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం చట్టప్రకారం ఏర్పాటైనవి. వీటి అమలుకే దిక్కు మొక్కు లేకుండా పోయింది. అయినా సిబ్బంది సంక్షేమానికి అవార్డు దక్కింది. ఎంత విచిత్రం!

రోజూ 14 గంటలకు తక్కువ కాకుండా, క్షణం తీరిక లేకుండా 55 మంది పట్టే బస్సులో 100 మంది మధ్య వారానికి ఆరు రోజులు డ్యూటీలు చేస్తున్నారు ఆర్టీసీ కార్మికులు. టైమ్‌కి టిఫిన్, భోజనం లేకుండా, కనీసం 8 గంటలైనా కంటి నిండా నిద్రలేని దుర్భర స్థితిలో విధులు నిర్వర్తించే ఆర్టీసీ కార్మికులు సంక్షేమంగా ఉండగలరా?

దగ్గర బంధువులు చనిపోతే సెలవు ఇవ్వరు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవు ఇవ్వకుండా ఆబ్సెంట్ వేస్తారు. అబార్షన్ అయ్యి సెలవు కోరితే, మానవత్వం కూడా లేకుండా డ్యూటీ చేయమంటారు. సిక్ చేస్తే ఛార్జిషీట్ ఇస్తారు. లేదంటే మస్టర్ ప్యాక్ చేస్తారు. వీక్లీఆఫ్ నాడు కుటుంబంతో గడుపుదామంటే డ్యూటీ వేశాం డిపోకు రమ్మంటారు. వీటన్నిటి మధ్య ఆర్టీసీ కార్మికులు పిచ్చివాళ్ళై పోవాల్సిందే. కాని గుండెలు బండబారిపోయి, మెదళ్లు మొద్దు వార్చుకుని జీవచ్ఛవాలుగా బతుకుతున్నారు.

సిబ్బంది సంక్షేమం సాధించామని అవార్డుకి దరఖాస్తు చేసుకున్న వాళ్ళూ, అవార్డు ఇచ్చిన వాళ్ళూ నిస్సందేహంగా ఆర్టీసీ కార్మికుల జీవితాలను కనీసం చూడాలని ఆలోచించలేదు. అందుకే అవార్డు! ఏదేమైనా ఈ అవార్డు ఆర్టీసీ కార్మికులను అవమానించటమే కాదు ప్రజలను పక్కదారి పట్టించటమే.

అందుకే ఈ అవార్డు పట్ట ఎస్‌డబ్ల్యూఎఫ్ తన ఆక్షేపణను తెలిపింది. ఆర్టీసీ కార్మికుల సోషల్ మీడియాలో నిరసనలు, విమర్శలు, మీమ్స్ వెల్లువెత్తాయి. అవార్డు స్వీకరించిన తర్వాతైనా దానికి సార్థకత చేకూరేలా సంక్షేమానికి చర్యలు తీసుకుంటే మంచిది. లేకపోతే ఆ అవార్డు పరువు, ఆర్టీసీ బస్ వెనకటైరు కింద నుజ్జునుజ్జు అవుతుంది.



పాఠక మహాశయులకు విజప్తి

నమస్కారములు...

తెలంగాణా ఆర్టీసీలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచురిస్తున్న "ఆర్టీసీ కార్మికుడు" పత్రిక మీ ఆదరణకు ఎంతగానో నోచుకున్నది. అయితే కొద్ది నెలలుగా పత్రికను సకాలంలో మీకు అందించలేక పోతున్నాము. కరోనా తర్వాత అనేక పత్రికలు మూతపడ్డాయి. పేపరు, ప్రింటింగ్ ధరల పెరుగుదలతో పాటు మానవవనరులు, మూలధనం కొరత లాంటివి ఇందుకు కారణం. ఇవే కారణాలు "ఆర్టీసీ కార్మికుడు"కి కూడా ఆటంకాలుగా మారుతున్నాయి. అన్నింటినీ మించి ఆర్థిక ఇబ్బందులు మమ్మల్ని కుదిపేస్తున్నాయి! ఆర్టీసీ కార్మికులే నడిపిస్తున్న పత్రిక మనుగడ ప్రమాదంలో పడింది.



ఏదేమైనా తెలంగాణ ఆర్టీసీ కార్మికుల గుండె చప్పుడుగా పత్రికను కొనసాగించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నిర్ణయించింది. కొంతైనా ఉపశమనం పొందేందుకు పత్రిక విడికాపీని రూ.15/-లకు, సంవత్సర చందా 150/- లకు, జీవితచందా రూ.1500/- పెంచాలని పత్రిక యాజమాన్యం నిర్ణయించింది. మా ఆర్థిక పరిస్థితిని దృష్టితో పెట్టుకుని, పత్రికను ఆశీర్వదించాలని కోరుతున్నాము. పత్రిక మీ చేతికి రాగానే క్యూఆర్ కోడును స్కాన్ చేసి సంవత్సరచందారులుగా చందాలు చెల్లించి పత్రికను నిర్విఘ్నంగా నడిపేందుకు తోడ్పడుతారని ఆశిస్తున్నాము.

సంవత్సరానికి చందా రూ.150/- జీవిత చందా రూ.1,500/-

(వీరాంజనేయులు) ఎడిటర్ - **(కె.బిక్షపతి గౌడ్)** మేనేజర్

తేది. 26.03.2024

శ్రీయుత గౌ. వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గారికి, టిఎస్ ఆర్టీసి, బస్‌భవన్, హైదరాబాద్.

విషయం : ఆర్.పి.ఎస్.-2017- వేతన స్కేలు మరియు ఇంక్రిమెంట్ల రేట్లు తదితర విషయాలలో వున్న లోపాలను సవరించవలసిందిగా కోరుట గురించి....

సూచిక :1. సర్క్యులర్ నెం. పి.డి. – 5/2024, తేది.15.3.2024 2. మా యూనియన్ వినతిపత్రం – తేది. 22.03.2024
3. మా యూనియన్ వినతిపత్రం – తేది. 28.05.2015

ఆర్టీసి కార్మికులకు కనీస వేతనం రూ.26,000/-లు నిర్ణయించాలని, మాస్టర్ స్కేల్స్ ఇవ్వాలని, ఇంక్రిమెంటు రేట్లను బేసిక్ పే పై 5% ఇవ్వాలని, ఇంక్రిమెంట్ల స్లాబ్ లను 10-10-10-10-8 స్థానంలో ప్రతి 3 సం.లకొకసారి ఇంక్రిమెంట్లు స్లాబులు మారేలా చూడాలని, ఆర్పిఎస్ 2013 లో వచ్చిన పే ఎనామలీస్ రాకుండా వుండేలా చూడాలని కోరుతూ మొత్తం 18 అంశాలను తమ దృష్టికి తీసుకువస్తూ సూచిక 2లో తెలిపిన వినతిపత్రం అందచేశాము.

కనీస వేతనం : ఆర్పిఎస్ -2017 నూతన స్కేల్ను, ఇంక్రిమెంట్ల రేట్లతో కూడిన అనుబంధాలతో సూచిక-1లో తెలిపిన సర్క్యులర్ ను 23.03.2024న విడుదల చేశారు. అందులో ఆర్టీసి కార్మికుని కనీస వేతనం కేవలం రప.16,500/ -లుగానే నిర్ణయించారు. 2017 ఏప్రిల్ 1 నాటి బేసిక్ పైన 31.1% డి.ఎ.మరియు 21% ఫిట్మెంట్ కలిపి ఎంత వస్తే అంత దగ్గరే స్కేల్ను నిర్ణయించారు. కార్మిక సంఘాలు కోరుతున్న రూ.26,000/-లు ఇవ్వలేదు. కనీసం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు 2018లో ఇచ్చిన రూ.19,000/- లను అయినా కనీస వేతనంగా నిర్ణయించలేదు.

ఇంక్రిమెంటు రేట్లు : ఇంక్రిమెంటు రేట్లు బేసిక్ పైన అన్ని స్థాయిల్లో 5% వుండేలా చూడాలని కోరగా పాత ఇంక్రిమెంట్లనే చిన్న చిన్న మార్పులు చేసి సర్క్యులర్ ను విడుదల చేశారు. అయితే డిప్యూటీ సూపరింటెండెంట్ క్యాదర్లోని రెండవ స్లాబ్లో పాత దానిపై డి.ఎ. 31.1% మరియు ఫిట్మెంట్ 21% కలిపితే 973.44 రాగా అక్కడ కేవలం 970 నే ఇంక్రిమెంటుగా నిర్ణయించారు. అలాగే ఐదవ స్లాబ్లో 1292.85 రాగా అక్కడ ఇంక్రిమెంటు రేటును కేవలం 1290/- లుగా నిర్ణయించారు. ఉన్న దానిని తగ్గించడం అన్యాయం. వెంటనే దీనిని సరిచేయాలని కోరుతున్నాము. అలాగే అన్ని క్యాదర్లలో ఇంక్రిమెంట్ల రేట్ల పెరుగుదల సక్రమంగా లేదు. కండక్టర్ క్యాదర్లో మొదటి స్లాబ్ అనంతరం ఇంక్రిమెంట్ పెరుగుదల 20/-లు వుంటే, రెండవ స్లాబ్ తర్వాత రూ.40/-లకు పెరిగింది. ఆ తర్వాత స్లాబ్లో కేవలం రూ.30/-లు మాత్రమే ఇచ్చారు. ఇదే పద్ధతి అన్ని క్యాదర్లలో వుంది. దీన్ని సరిచేయాలి. (సర్వీసు పెరుగుతూ ఉన్నప్పుడు ఇంక్రిమెంట్ రేటు కూడా పెరుగుతూ వుండాలి).

సీనియర్, జూనియర్ లను కూడా ఒకే స్కేలులో వుంచడం: సంవత్సరకాలం పూర్తయిన తర్వాత కార్మికుడు పొందేది. ఇంక్రిమెంటు, దీనిని కాపాడవలసిన అవసరం వుంది. అయితే కండక్టర్స్ స్కేలులో పాత బేసిక్ లో 16120/-లు,16510/-ల బేసిక్ వున్న వారు ఇద్దరు కొత్త బేసిక్ పే లలో రూ.25,140/-ల వద్దనే ఫిక్సేషన్ చేస్తారు. అలాగే రూ.21,410/-,రూ.27,870/-లు వున్న వారు ఇద్దరూ రూ.42,440 లోనే ఫిక్స్ చేయబడతారు. రికార్డు ట్రేసర్/హెల్పర్ క్యాదర్లో రూ.24,790/- & 25,230 బేసిక్పే వున్నారు 38,810/-లో, 29,239/-లో,రూ.29,690/- బేసిక్ పే లో వున్న వారు రూ.45,170/-లో ఫిక్స్ చేయబడతారు.

మెకానిక్, ఆర్టిజాన్ క్యాదర్లో 5 స్లాబ్స్ లో ఈ పరిస్థితి వుంది. డ్రైవర్ గ్రేడ్-2లో 6 స్లాబ్స్ లోను, జూనియర్ అసిస్టెంట్లు/ఎడిసి/ కంట్రోలర్స్ క్యాదర్లో 6 స్లాబ్స్ లోను,సీనియర్ అసిస్టెంట్ క్యాదర్లో 4 స్లాబ్స్ లో ఈ పరిస్థితి వస్తున్నది. అలాగే డిప్యూటీ సూపరింటెండెంట్ క్యాదర్లో ఒక్క స్లాబ్లో, సూపరింటెండెంట్ క్యాదర్లో ఒక్క స్లాబ్లోను, అసిస్టెంట్ మేనేజరు క్యాదర్లో రెండు స్లాబ్ లో ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. దాదాపు అన్ని క్యాటగిరీలలోని స్లాబ్స్ ఈ పరిస్థితి వుంది. అందుకని బేసిక్ స్కేల్స్ లో అవసరమైన మార్పులు చేసి సీనియర్ కార్మికునికి ఇంక్రిమెంటు నష్టపోకుండా కాపాడాలని కోరుతున్నాము.

2024 జనవరి డి.ఎ ను వెంటనే అమలు చేయాలి : డిప్యూటీ సిపిఎమ్ (ఐ. ఆర్ & డబ్ల్యు., ట్రైనింగ్) గారి సంతకంతో ఆర్పిఎస్2017 ఫిక్సేషన్ అనంతరం వర్తించే డిఎ పాయింట్ల పట్టిక విడుదలయింది. దానిలో 01.01.2024 నాటి డి.ఎ ఆర్.పి.ఎస్-2013 పట్టికలో చూపించకుండా, ఆర్పిఎస్ 2017 పట్టికలో మాత్రం 3.9% రావలసి వుందని, 1.4.2017 నాటి డి.ఎ మెర్జ్ అయిన అనంతరం 01.01.2024 నాడు 43.2% డి.ఎ వర్తిస్తుందని తెలియచేశారు. 2024 జనవరి డి.ఎ ను వెనువెంటనే అమలు చేసి అరియర్స్ చెల్లించాలని కోరుతున్నాము.

ఆర్.పి.ఎస్ – 2017 పేస్కేల్ అరియర్స్ ఆర్పిఎస్ 2017 అరియర్స్ ను ఉద్యోగ విరమణ సమయంలో ఇస్తామని నిర్ణయించడం సరైందికాదని, 4 సం.ల పరిధిలోనే ఇచ్చేలా చూడాలని సూచిక-2లో తెలిపిన వినతిపత్రంలో కోరివున్నాము. సూచిక-1లో తెలిపిన సర్క్యులర్లో ఎటువంటి మార్పు చేయలేదు.

ఆర్.పి.ఎస్ 2013 సంబంధించిన అరియర్స్ లో సగం డబ్బులు 3 వాయిదాలలో చెల్లించి, మిగతా సగం డబ్బులకు 5సంబబరాల కాల పరిమితిలో 8.75% వడ్డీతో చెల్లిస్తామని బాండ్స్ జారీ చేశారు. 2024 ఫిబ్రవరి 10న బాండ్స్ డబ్బులు చెల్లింపుపై స్వయంగా ముఖ్యమంత్రి గారే ప్రకటించి దాదాపు రెండు నెలలు గడిచినా ఇంత వరకు చెల్లింపు జరగలేదు.కారణం తెలియదు.

ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఆర్.పి.ఎస్ 2017 కు సంబంధించిన అరియర్స్ ను లెక్కించి ఏ కార్మికునికి ఎంత మొత్తం అరియర్స్ చెల్లించాల్సి వుంటుందో, ఎప్పుడు పేమెంటు చేస్తారో అనే విషయం అధికారి దృవీకరించి, కార్మికునికి ఒక కాపీని ఇవ్వాలని, మరో కాపీని పర్సనర్ కేసులో ఫైల్ చేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్ళి అరియర్స్ సత్వరమే చెల్లించేలా కృషి చేయాలని కోరుతున్నాము.

ధన్యవాదములతో...

వీరాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు. **వి.యస్.రావు,** ప్రధాన కార్యదర్శి

తేదీ :21.03.2024

శ్రీయుత గౌ. వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గారికి, టిఎస్ ఆర్టీసి, బస్ భవన్, హైదరాబాద్.

విషయం : పి.ఎఫ్ హయ్యర్ పెన్షన్- హయ్యర్ పెన్షన్ డిమాండు నోటీసు అందుకున్న కార్మికుల/ ఉద్యోగుల ఖాతాలో వున్న డబ్బులను ఇ.పి.ఎఫ్. ఓ కు ట్రాన్స్ఫర్ చేసే విషయంలో వస్తున్న ఇబ్బందులను తొలగించాలని కోరుట గురించి...

అనేక నెలల ఎదురుచూపులు, ఆందోళనలు, విజ్ఞప్తుల అనంతరం టిఎస్ ఆర్టీసి కార్మికులు / ఉద్యోగులకు కూడ పి.ఎఫ్ హయ్యర్ పెన్షన్ కు సంబంధించిన డిమాండు నోటీసులను అందుకోవడం ప్రారంభం అయింది. ఈ క్రమం కొనసాగేలాగా చూడాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము.

కార్మికులు తమ కుటుంబ అవసరాల కోసం కరోనా సమయంలో ప్రత్యేకంగా క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ (సిసి ఎస్) నుండి లోన్లు / మెంబర్ షిప్ సీజింగ్ వంటివి పెట్టుకున్నా డబ్బులు రాని స్థితిలో, భవిష్యనిధి (పి.ఎఫ్) సంస్థ నుండి ఉపసంహరణ చేయకతప్పని స్థితిలోకి నెట్టబడ్డారు. హయ్యర్ పెన్షన్ కోసం చెల్లించాల్సిన డిమాండు నోటీసులు అందుకున్న వారు డిమాండు నోటీసులో వచ్చిన మొత్తం అతని పి.ఎఫ్ అకౌంటులో నిల్వలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

కార్మికుని పి.ఎఫ్ అకౌంటులో యజమాని వాటాలో సరిపోయినంత నిల్వ వుంటేనే పి.ఎఫ్ ట్రస్టు చెల్లిస్తుందని, అలా లేనిపక్షంలో కార్మికుడే ఆ డబ్బును జమ చేయాల్సి వుంటుందని అంటున్నారు. దీనివలన కార్మికుడు తప్పని పరిస్థితిలో ప్రైవేటు అప్పులకు వెళ్ళాల్సి వస్తున్నది. అలా అప్పు పొందడం కూడా చాలా కష్టంగా వుంది.

ఎపిఎస్ ఆర్టీసి, టిఎస్ ఆర్టీసి కార్మికులు అందరూ కూడా ఒకే ఉమ్మడి ఖాతాలో ఇ.పి.ఎఫ్.ఓ నందు వున్నారు. ఎపిఎస్ ఆర్టీసిలో ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్న కార్మికులకు వారి ఖాతాలో వున్న మొత్తానికి తోడు ఎంత చెల్లించాల్సి వుంటుందో అంత ఎ.పి. ఎస్ ఆర్టీసి పి.ఎఫ్ ట్రస్ట్ ఖాతాలో జమ చేయించుకొని, మొత్తం అమౌంటును ఇ.పి.ఎఫ్.ఓ కు పి.ఎఫ్ ట్రస్ట్ ద్వారానే ట్రాన్స్ఫర్ చేస్తున్నారని తెలుస్తున్నది.

టి.ఎస్. ఆర్టీసిలో కూడా డిమాండు నోటీసులో చూపించిన మొత్తాలకు సరిపోయనన్ని డబ్బులు నిల్వలేని వారి విషయంలో ఎ.పి. లో అనుసరిస్తున్న పద్ధతిని అనుసరించేలా ఉత్తర్వులు ఇప్పించి, కార్మికులకు అన్యాయం జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాము.

ధన్యవాదములతో...

వీరాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు. **వి.యస్.రావు,** ప్రధాన కార్యదర్శి

తేదీ :22.03.2024

శ్రీయుత గౌ. వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గారికి, టిఎస్ ఆర్టీసి, బస భవన్, హైదరాబాద్.

విషయం :ఆర్.పి.ఎస్ 2017 ప్రభుత్వం / ఆర్టీసి యాజమాన్యం ప్రకటించిన ఆర్పిఎస్-2017లో మార్పులు చేయవలసిందిగా కోరుట గురించి...

సూచిక :(1) మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్- తేది. 13.05.2015. (2) సర్క్యూలర్ నెంబర్ - 17/2015, 0.27.5.2015.
(3) 45/2015 సర్క్యూలర్ కు అనుబంధం తేదీ: 30.15.08.2015. (4) మా యూనియన్ వినతిపత్రం, తేది. 26.4.2017.
(5) సర్క్యూలర్ నెంబర్. పి డి -5/2024, 15.3.2024 (6) మా యూనియన్ వినతిపత్రం, తేది 28.05.2015

ఆర్టీసి కార్మికులకు 1.4.2017 నుండి ఒక పే స్కేలు, 1.04. 2021 నుండి మరొక పే స్కేలు అమలులోకి రావలసి వుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం ఆర్.పి.ఎస్- 2013 ను సూచికలో తెలిపిన మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ద్వారా 2015 మే లో జరిగింది. 2017, 2021 వేతన ఒప్పందాల కోసం కార్మికులు కళ్ళుకాయలు కాసేలా ఎదురుచూస్తూ, 2013 నాటి వేతనాలతోనే జీవనం కొనసాగిస్తూ వచ్చారు. 2020, 21 సంవత్సరాలలో వచ్చిన కరోనా మహమ్మారితో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను, ఆరోగ్య ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దాదాపు 10సంబబల అనంతరం ఈ రాష్ట్రంలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వం, ఆర్టీసి కార్మికుల పట్ల గత ప్రభుత్వం అనుసరించిన వైఖరికి భిన్నంగా వ్యవహరించి, 2013 అరియర్స్ బాండ్ డబ్బులను చెల్లించడానికి నిర్ణయించింది. అలాగే 2017 వేతన ఒప్పందాన్ని ఆనాటి కరువు భత్యం 31.1% మూలవేతనంతో మెర్జ్ చేస్తూ, 21% ఫిట్మెంట్ గా ఇస్తున్నట్లు ప్రకటించింది. ఆర్టీసి కార్మికోద్యమ చరిత్రలో మొట్టమొదటిసారి కార్మిక సంఘాల ప్రమేయం లేకుండా చేసిన ప్రకటన ఇది. ఆర్టిసిలో ఇప్పటి వరకు జరిగిన అన్ని అగ్రిమెంట్లు 12(3) క్రింద కార్మికశాఖ వద్ద చేసుకున్న ఒప్పందాలే. ఆర్టీసి యాజమాన్యం సూచిక -5లో తెలిపిన సర్క్యూలర్ ద్వారా గతంలో 12(3) ఒప్పందంలో చేసుకొన్న అంశాలను కూడా (ఇంటి అద్దె) తగ్గిస్తూ నిర్ణయించారు. 12(3) క్రింద జరిగిన ఒప్పందంలోని అంశాలలో మార్పులు చేయాలంటే యూనియన్స్ కు లెటర్ ఇచ్చిన తర్వాతనే చేయాలన్న సహజ న్యాయసూత్రాన్ని పాటించకపోవడం బాధాకరం. ఆర్.పి.ఎస్ - 2017 ఏ విధంగా వుండాలో కోరుతూ గతం లో సూచిక -4లో తెలిపిన వినతిపత్రాన్ని మేము ఇచ్చి వున్నాము. అలాగే ఆర్పిఎస్-2013లో వచ్చిన ఎనామలీస్ ను సరిచేయాలని, సూచిక-6లో తెలిపిన వినతిపత్రం ద్వారా కోరియున్నాము. అందుకని, ప్రస్తుతం ప్రకటించిన ఆర్పిఎస్-2017లో ఈ క్రింది అంశాలు వుండేలాగా చూడవలసిందిగా కోరుతూ ఈ వినతిపత్రం సమర్పిస్తున్నాము.

1. ఆర్టీసి కార్మికులకు కనీస వేతనం రూ.26,000/- లుగా నిర్ణయించాలి. ప్రస్తుతం రూ.10,880/-లు మాత్రమే వుంది.
2. ప్రభుత్వోద్యోగుల మాదిరిగా మాస్టర్ స్కేల్స్ ను అమలు చేయాలి.
3. గతంలో ఇంక్రిమెంట్ల రేట్లు ప్రారంభంలో 3%గాను, చివరిలో 1.62% గాను వున్నాయి. ఇలా కాకుండా ప్రతి స్థాయిలోను బేసిక్ పై 5%ను ఇంక్రిమెంటు రేటుగా నిర్ణయించాలి.
4. పేస్కేల్స్ ఇంక్రిమెంటు స్టేజిల మార్పు 10-10-10-10- 8 సంవత్సరాలుగా వుంది. దీనివలన ఒకే ఇంక్రిమెంటు స్టేజ్లో 10 సంవత్సరాలుగా వుండవలసి వస్తున్నది. కావున ప్రతి 3 సం.లకు ఒకసారి ఇంక్రిమెంట్ల రేట్లు మారేలా చూడాలి.
5. పెరిగిన ధరలను దృష్టిలో వుంచుకొని అన్ని రకాల అలవెన్సును 5 (ఐదు) రెట్లు పెంచాలి.
6. ఇంటి అద్దె అలవెన్స్ తగ్గింపు వలన ఆర్టీసి కార్మికులకు వచ్చే ఆర్థిక నష్టం భర్తీ అయ్యేలా ఫిట్మెంట్ ను 30% నికి పెంచేలా చూడాలి.
7. ఆర్పిఎస్-2017 అరియర్స్ను ఎటువంటి వడ్డీ లేకుండా ఉద్యోగ విరమణ సమయంలో చెల్లిస్తామన్న నిర్ణయం సరైనది కాదు. సుదీర్ఘకాలం సంస్థలో పనిచేస్తూ, మరో 15-20 సంవత్సరాల తర్వాత రిటైరన్ అయ్యే వారికి ఆనాటికి పెరిగే ధరలు, ద్రవ్యోల్బణంను పరిగణనలోకి తీసుకుంటే ఆ డబ్బులు అప్పుడు ఏ అవసరానికి ఉపయోగపడవు. అందుకని ఆ నిర్ణయాన్ని మార్చి 4 సం.లలోపుగానే వడ్డీతో సహా చెల్లించేలా నిర్ణయించాలి.
8. రిజిష్టర్డ్ ట్రేడ్ యూనియన్లతో చర్చించి, సర్వీసు కండిషన్లపై ఒప్పందం చేయాలి.జ
9. ఇప్పటివరకు విడుదల చేసిన డిఎ లు సర్క్యులర్ విడుదల చేసిన తేదీ నుండే అమలు అయ్యాయి. ఎరియర్స్ పై ఆయా సర్క్యులర్స్ ఎలాంటి స్పష్టత లేదు. అందువల్ల ఇప్పటివరకు విడుదల చేసిన డిఎ లను ఆయా సం.రాలలో జనవరి మరియు జులై నెలల నుండి వర్తింప చేస్తూ, పేస్కేలు ఏరియర్స్ గణన చేయాలని కోరుతున్నాము. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఇదే విధానం అమలు చేయాలి.
10. స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్ల 12/20 స్థానంలో 6/12/18/24/30 సం.ను అమలు చేయాలి.
11. సామాజిక భద్రతా పథకాలైన సిసిఎస్, పి.ఎఫ్., ఎస్ఆర్బిఎస్, ఎస్బిటి లను బలోపేతం చేయాలి. ఆర్టీసి సంస్థ వాడుకొన్న డబ్బులను ఆయా ట్రస్టకు చెల్లించాలి. ఎస్ఆర్బిఎస్ కు ఆర్టీసి యాజమాన్యం చెల్లించాల్సిన సుమారు 100 కోట్లు చెల్లించాలి.
12. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డబ్బులను చెల్లించాలి. 13.పిఎఫ్,ఎస్ఆర్బిఎస్, ఎస్బిటీ లకు ట్రస్టకు బోర్డులను పునరుద్దరించాలి.
14. సిసిఎస్ సంస్థ ప్రతినిధుల కోసం ఎన్నికలు నిర్వహించడానికి యాజమాన్యం అనుమతించాలి. సిసిఎస్కు చెల్లించాల్సిన రూ.1150 కోట్లు చెల్లించి కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించాలి.
15. ఆర్టీసి కార్మికులకు చివరగా 2013 లీవు ఎన్క్యాష్మెంటును చెల్లించారు. 2014 నుండి 2023 వరకు చెల్లించనందున వేలాది లీవులు కార్మికులు నష్టపోతున్నారు. ఎర్న్ లీవులు కేవలం 300 మాత్రమే పొదుపు చేసుకొనే అవకాశం వుండటంతో, లీవు ఎన్ క్యాష్మెంట్ చెల్లించనందున తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు.

అందుకని (ఎ) 2014 నుండి రావలసిన లీవు ఎన్క్యాష్మెంటు చెల్లించాలి. (బి) లీవులు పొదుపుపై వున్న సీలింగ్ను ఎత్తివేయాలి. (సి) రిటైర్మెంట్ సమయంలో 300 ఎర్న్డ్ లీవులు లేని వారికి, వారి ఖాతాలో వున్న మెడికల్ /పర్సనల్ హాప్ పే లీవుల నుండి తీసుకొని చెల్లించాలి.

16. ఉద్యోగ భద్రతకు ఆటంకంగా వున్న రెగ్యులేషన్ను సవరించి ఉద్యోగ భద్రత కల్పించాలి. బ్రీత్ ఎనైజర్స్ పరీక్షలో ఎం.వి.యాక్ట్ నిర్దేశిస్తున్న, పోలీసులు పాటిస్తున్న (30ఎం.జి. / 100 ఎంఎల్) ప్రమాణాన్ని ఆర్టీసి పాటించి, కండీషన్లో లేని బ్రీత్ ఎనలైజర్స్తో చేస్తున్న వేధింపులు ఆపాలి. క్రొత్త బ్రీత్ ఎనలైజర్స్ను కొనాలి.

17. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం అమలు నేపథ్యంలో అన్ని సర్వీసులకు శాస్త్రీయ పద్ధతిలో రూటు సర్వే ద్వారా రన్నింగ్ టైము నిర్ణయించాలి. 18. సర్వీసు కండీషన్లపై మా యూనియన్ ప్రతిపాదనలను విడిగా అందచేస్తాము.

ధన్యవాదములతో...

వీరాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు. **వి.యస్.రావు, ప్రధాన కార్యదర్శి**

తేదీ : 09.03.2024

2017 ఫిట్మెంట్ ను ప్రకటించాదాన్ని స్వాగతిస్తున్నాము. మిగిలిన హామీలపై ప్రకటన చేయండి.

TSRTC - SWF విజ్ఞప్తి

RTC కార్మికులు 7 సంవత్సరాలు గా ఎదురు చూస్తున్న 2017 వేతనం ఒప్పందం పైన ప్రభుత్వం 21% ఫిట్మెంట్ ఇస్తూ 2017 ఏప్రిల్ 1 నుండే అమలు జరిగేలా నిర్ణయించి ప్రకటించడాన్ని TSRTC స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి స్వాగతిస్తున్నది.

ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజునుండి కూడా RTC కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవడానికి SWF నిరంతరం కృషి చేసినది.రాష్ట్రం లో ఎన్నికల కోడ్ రాకముందే ఇచ్చిన హామీలు నేర్వేర్చాలని 7 తేదీ కూడా ప్రకటన చేసిన విషయం కార్మికులకు తెలుసు.

ఇప్పుడు ప్రకటించిన 21% ఫిట్మెంట్ తో పాటు మిగతా వాటిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వక పోగా కొన్నింటిని వదిలివేసిందని SWF అభిప్రాయపడుతున్నది.

(1) అరియర్స్ ఇవుడు చెల్లించకుండా, వడ్డీలేకుండా ఉద్యోగ విరమణ సమయం లో ఇస్తామని చెప్పడం సరైంది కాదు. సుధీర్ఘ కాలం సర్వీస్ ఉన్నవారికి అరియర్స్ ప్రయోజనం కూడా పొందలేరు. కాబట్టి దీనిపైన పునరాలోచన చేసి చెల్లింపుకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాము.(2) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో సమానం గా జీతాలు ఇవ్వాలని కార్మికులు కోరుకుంటుంటే వారికంటే 28% తక్కువుగా ఉండే లా ప్రకటించారు. పోనీ వారికి ఇచ్చినట్లు 30% ఫిట్మెంట్ కూడా ఇవ్వలేదు. (3) ఇంక్రిమెంట్ రేట్లు లో ఎటువంటి పెరుగుదల లేదు.2013 నాటి రేట్లుతోటే కొనసాగాల్సి ఉంటుంది. ఇది న్యాయం కాదు. (4) అలావెన్సులు కూడా 10 సంవత్సరాల నాటి వాటి తోటే బ్రతకమనడం సరైంది కాదు. (5). అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చినట్లు 2021 వేతన ఒప్పందం పైన ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. అందుకని 16% మధ్యంతర భృతిని 2021 వేతన ఒప్పందం చేసేంత వరకు కొనసాగించాలని కోరుతున్నాము.(6) సర్వీస్ కండిషన్ లు మెరుగుదల పైన ఎటువంటి ప్రకటన చేయలేదు. (7) ఉద్యోగ భద్రత పైన ప్రభుత్వం స్పందించలేదు. (8) ఎన్నికల హామీ ఐన కార్మిక సంఘాల పైన ఆంక్షలు ఎత్తివేయడాన్ని కావాలనే వదిలి వేశారని భావిస్తున్నాము.(9) RTC ని ప్రభుత్వం లో విలీనం చేసే అంశం పైన ఎటువంటి స్పష్టత ప్రభుత్వం ఇవ్వలేదు. (10) చని పోయిన కుటుంబాల పిల్లలకు ఇచ్చే ఉద్యోగం గతం లో లా రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలన్న కార్మికుల కోర్కెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకారం.(11) CCS, PF ట్రస్ట్ లకు ఇవ్వాల్సిన బకాయిలు ఇచ్చి వాటిని బ్రతికించాలి అన్న కోర్కెను మన్నించ లేదు.

అందుకని ప్రభుత్వం 21% ఫిట్మెంట్ తోనే సరిపుచ్చకుండా, పైన తెలిపిన అన్ని సమస్యలు పైన సత్వరమే స్పందించాలని, TSRTC లోని కార్మిక సంఘాలతో చర్చించి వాటిని పరిష్కరి న్చాలని SWF రాష్ట్ర కమిటి కోరుతున్నది.

ధన్యవాదములతో...

వీరాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు. **వి.యస్.రావు, ప్రధాన కార్యదర్శి**

ఆర్టీసీ అభివృద్ధి - ప్రజల సౌకర్యాలు - కార్మికుల సంక్షేమం

రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెల నుండి అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం నేపథ్యంలో ఆర్టీసీని అభివృద్ధి పరచాలని, అదే సమయంలో కార్మికుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని SWF రాష్ట్ర సదస్సు డిమాండ్ చేసింది.

మహాలక్ష్మి పథకం అమల్లో వస్తున్న సాధక బాధకాలు చర్చించి, నిర్దిష్ట డిమాండ్లు రూపొందించాలని, వాటి అమలుకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని SWF రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడింది. ఈ మేరకు 21 జనవరి 2024 సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో SWF ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది.

ఈ సదస్సును అఖిల భారత రోడ్డు, రవాణా కార్మికుల సమాఖ్య (AIRTWF) ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రజారవాణా అత్యంత కీలకమని, అనేక దేశాలలో ప్రజా రవాణాను తమ బాధ్యతగా ప్రభుత్వాలు భావించి, నిర్వహిస్తున్నాయని, ప్రజా రవాణా పెరగడానికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని భారతదేశంలో కూడా ఆ వరవడి రావాలన్నారు.

సదస్సు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె. ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రసంగిస్తూ మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు లభిస్తుందని ఒక సంవత్సరం తర్వాత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పెరుగుదల తప్పకుండా ఉంటుందని, అయితే ఉచితాలను కొందరు వ్యతిరేకిస్తుంటారని, అభివృద్ధికి తోడ్పడే ఉచితాలను ఆహ్వానించవచ్చునని అన్నారు. అయితే ఆర్టీసీకి ప్రభుత్వం ఉచిత రవాణా డబ్బులు తిరిగి తెలియజేయకపోతే ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు.

CITU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రసంగిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ఆహ్వానించారు వల్ల అనేకుల రద్దీ పెరిగిందని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు ఆర్టీసీ అభివృద్ధికి, ప్రజల సైకర్యాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఇంకా ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి, ప్రభుత్వాం, ఆర్టీసీ యాజమాన్యం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ తీర్మాణాన్ని ప్రతిపాదించారు. కొన్ని సూచనలతో సదస్సు తీర్మాణాన్ని ఆమోదించారు.

సదస్సు ప్రారంభానికి ముందు ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మావతి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ప్రచారకార్యదర్శి పి.రవీందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి జి.లింగమూర్తి, కోశాధికారి గంగాధర్, రాష్ట్ర ఆఫీసు బేరర్లు కె.బిక్షపతి గౌడ్, జి.ఆర్. రెడ్డి, సత్తిరి కృష్ణ, పూస చంద్రప్రకాష్, సుధాకర్, మిట్టపల్లి భీంరావు తదితరులు పాల్గొన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు సదస్సుకు అధ్యక్షత వహించారు.

పే ఫిక్సేషన్ చేసే విధానం

★ ముందుగా 1-4-2017న ఉన్న బేసిక్ పే తీసుకోవాలి

★ ఆ బేసిక్‌పై 31.1% డిఏను గణించాలి. (0.50 పైన వస్తే 1.00 రూ.గా పరిగణించాలి.)

★ ఆ బేసిక్‌పై 21% ఫిట్‌మెంట్‌ను గణించాలి.

★ మూడింటిని కలపాలి. ఆ మొత్తాన్ని ఆర్‌పిఎస్-2017 స్లాబులో దగ్గరగా ఉన్న పై స్టేజీలో ఫిక్స్ చేయాలి.

★ ఫ్యామిలీ ప్లానింగ్, డిగ్రీ ఇంక్రిమెంట్‌లపై డీఏ మాత్రమే గణించాలి. దీనిపై ఫిట్‌మెంట్ గణించరాదు. ఆ తర్వాత ఆ ఇంక్రిమెంట్లు పాతవిగానే కొనసాగుతాయి.

★ ప్రొటెక్టెడ్ పే (పి.పి.)పై 21% ఫిట్‌మెంట్ గణన చేయాలి. ★ 1-4-2017 నుండి 31-3-2018లో వచ్చే వార్షిక ఇంక్రిమెంట్‌కి లేదా 1-4-2017కి ఆర్.పి.ఎస్. చేయవలసిందిగా ఆప్షన్ ఇవ్వవచ్చును.

★ 1-4-2017 తర్వాత వచ్చే (31-3-2018 లోపు) ఇంక్రిమెంట్ కూడా కలిపి పై విధంగానే గణన చేసి, ఏది లాభమైతే ఆ తేదీనే ఆప్షన్‌గా ఇవ్వచ్చును. డీఏ మాత్రము 31.1% మాత్రమే గణన చేయాలి.

